**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్**

**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)**

# భారతీ దేశాంతర మాస్టర్స్ డిగ్రీ పథకం

## Bharati Scheme for Masters Degree Overseas (BS-MDO)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ABC) ఆంధ్రప్రదేశ్ లోని బ్రాహ్మణ విద్యార్థుల కోసం2016-17 సంవత్సరానికి "భారతీ దేశాంతర మాస్టర్స్ డిగ్రీపథకం" (BS-MDO)ను ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద ఎంపిక చేసిన దరఖాస్తుదారులకు నిర్దిష్ట ప్రక్రియ ననుసరించి ఒకేదఫా ఆర్థిక సహాయంగా నిర్దేశించిన మొత్తము చెల్లించబడుతుంది.

**ఆశయం**

విదేశాలలో మాస్టర్స్ డిగ్రీ చదవడానికై బ్రాహ్మణ విద్యార్థులను ప్రోత్సహించటం.

**పరిధి**

2016-17 సంవత్సరానికి విదేశాలలోని పేరుగాంచిన విద్యాసంస్థలలో ఏదైనా మాస్టర్స్ డిగ్రీ కోసం ప్రవేశం సాధించిన ఆంధ్రప్రదేశ్ లోనిమొత్తం 13 జిల్లాలలోని విద్యార్థులకు **లేదా** భారతదేశంలో కోర్సులో మొదటిభాగం పూర్తిచేసిన మీదట 2016-17 సంవత్సరానికి ఏదైనా విదేశ విశ్వవిద్యాలయ సహకారంతో విదేశాలలో తమ కోర్సులో తక్కిన భాగాన్ని అభ్యసించే విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హత**

- విద్యార్థి, అతని / ఆమె తల్లిదండ్రులు ఇద్దరూబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారైవుండి, తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్లో నివసిస్తూ వుండాలి.
- తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షిక ఆదాయం రూ.6,00,000/- (ఆరు లక్షల రూపాయలు మాత్రమే) మించరాదు.
- 2016-17 సంవత్సరానికి విదేశాలలో ABC సంస్థ నిర్ణయించిన పేరుగాంచిన విద్యాసంస్థలో ఏ మాస్టర్స్ డిగ్రీ కోర్సులోనైనా (కనీసం 12 నెలల కాల వ్యవధి గలది) ప్రవేశం సాధించి వుండాలి. **లేదా** ఏదైనా భారతీయ విశ్వవిద్యాలయం / విద్య సంస్థ సహకారంతో విదేశాలలో కోర్సు చివరి సంవత్సరం చదువుతూ వుండాలి.
- ఇంతకు ముందే ఈ ప్రయోజనం వినియోగించుకున్న విద్యార్థులు అర్హులు కారు.
- ఇదే ప్రయోజనం కోసం మరియేఇతర ప్రభుత్వ పథకం క్రిందగాని అతడు / ఆమె ఎలాంటి సొమ్ము తీసుకునివుండరాదు.

**దరఖాస్తు ప్రక్రియ**

- అర్హులైన విద్యార్థులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో పూరించి సమర్పించాలి. (www.andhrabrahmin.ap.gov.in) (ఏదైనా ఇబ్బంది వుంటేటోల్ ఫ్రీ నం. 1800 102 3579 లో సంప్రదించవచ్చు)
- దరఖాస్తుదారులు ఈక్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdf ఫార్మాట్ లో) అప్ లోడ్ చేయాలి :
    - విద్యార్థి మరియు తల్లిదండ్రుల / సంరక్షకుని ఆధార్ కార్డు ఒకే pdfలో

    - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ/ రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు ఒకే pdfలో
    - వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలు మించిన సందర్భంలో తాజా ఆదాయ పన్ను రిటర్న్ కాపీ
    - ఎస్.ఎస్.సి. తో పాటు క్వాలిఫైయింగ్ డిగ్రీ సర్టిఫికేట్ లు ఒకే pdfలో
    - ఏదైనా జాతీయ బ్యాంకులోని పొదుపు ఖాతా పాస్ పుస్తకం (ఖాతా తప్పనిసరిగా దరఖాస్తుదారుని పేరు మీదనే వుండాలి)
    - పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ (50 kb లోపు jpeg ఫార్మాట్ లో)
    - విదేశాలలో ఏదైనా మాస్టర్స్ డిగ్రీ కోసం పేరుగాంచిన ఏ విద్యాసంస్థలోనైనా ప్రవేశం పొందినట్లు, ఫీజు చెల్లించినట్లు ఋజువు. **లేదా** రెండు (భారతీయ మరియు విదేశీ) విశ్వవిద్యాలయాల మధ్య సహకారంతో విదేశాలలో చదువుతున్నట్లు ఋజువు
    - పాస్ పోర్టు, వీసా, ఎయిర్ టికెట్, ఫారం-ఐ20 ల కాపీ ఒకే pdfలో

**ఎంపిక విధానం**

- దరఖాస్తుల పరిశీలన, వడబోత, అవసరాన్ని బట్టి వ్యక్తిగతంగా ఇంటర్వ్యూ చేయటం, అంతిమ ఎంపికను రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ (SLSC) క్రింద తెల్పిన వర్గీకరణ ప్రాధాన్యతా క్రమాన్ని అనుసరించి చేస్తుంది:
    - అనాధ
    - ఒంటరి తల్లి
    - శారీరక వైకల్యం
    - బాలికా విద్యార్థిని
    - ఆర్థికంగా నిరుపేద

- క్రింద తెలిపిన వివరాల ప్రకారం ఆర్థిక సహాయపు మొత్తాన్ని ఎంపిక చేసిన అభ్యర్థుల పొదుపు ఖాతాలకు ఆన్ లైన్ లో బదిలీ చేయటం జరుగుతుంది:

| వివరాలు | ఆర్థిక సహాయం |
|---|---|
| విదేశాలలో కనీసం 18 నెలల కాల వ్యవధి గల మాస్టర్స్ డిగ్రీ ప్రోగ్రామ్ చదువుతున్నవారికి | రూ. 10,00,000/- |
| విదేశాలలో 11 నెలల కన్నా అధిక కాల వ్యవధి వుండి,18 నెలల లోపు కోర్సును అభ్యసిస్తున్నవారికి | రూ. 5,00,000/- |

- అర్హత / ఎంపిక విధానంలో మినహాయింపులు ఇచ్చే అధికారం రాష్ట్రస్థాయి కమిటీకి ఇవ్వటమైంది. వారి నిర్ణయమే అంతిమం.